భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ప్రేమ్‌నగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జూన్ 13 : నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో స్థానికులను వేధిస్తున్న డ్రైనేజీ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేపడుతున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఇందుకు సంబంధించి కొత్త పైపులైన్ల వ్యవస్థ ఏర్పాటు పనులను వేగవంతం చేశామని ఆయ న తెలిపారు. శుక్రవారం అంబర్‌పేట డివిజన్ ప్రేమ్‌నగర్‌లో రూ.4 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా ఏ ర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైపులైన్ పనులను స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో భవిష్యత్‌లో ఎలాంటి మురుగు సమస్య తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా పనులు చేపడుతు న్నామని అన్నా రు. ముఖ్యంగా నియోజకవర్గంలో మౌలిక వసతుల్లో భాగంగా మంచినీటి, డ్రైనేజీ పైపు లైన్ల ప్రక్షాళన, రహదారుల అభివృద్ధి, పార్కుల సుంద రీకరణ. కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధి, ప్రభుత్వ పాఠశా లలో వసుతుల పనులు చేపట్టామని తెలిపారు. కార్పొ రేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. డివిజన్‌లో మౌలిక వసుతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నామని అన్నారు. అనంతరం బస్తీల్లో పర్యటిం చిన ఎమ్మెల్యే స్థానికులను అడిగి సమస్యలు తెలుసు కున్నారు. దృష్టికి వచ్చిన సమస్యలు వెంటనే పరిష్క రించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశి చారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం విష్ణు వర్ధన్ రెడ్డి, ఏఈలు ప్రదీప్ కుమార్, మజీద్,వర్క్ ఇన్స్పెక్టర్ లు రమేష్, దుర్గ,బీఆర్ఎస్ డివిజన్ అధ్య క్షుడు సిద్దార్థ ముదిరాజ్, పార్టీ నాయకులు, స్థానిక బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

నేడు పోరుబాట పుస్తకావిష్కరణ సభ

తెలుగు యూనివర్సిటీ, జూన్ 13 : ప్రముఖ రచయితలు, ఐఎస్ఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, న్యాయవాది పృధ్వీరా జ్‌సింగ్ పరమార్ లు సంయుక్తంగా రచించిన ఓబీసీల పోరు బాట పుస్తకావిష్కరణ సభ నాంపల్లిలోని సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో 14న శనివారం ఉదయం 10:30గంటలకు నిర్వహిస్తున్నట్లు జన అధికార సమితి గౌరవ అధ్యక్షుడు చేరాల నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓబీసీలలో సామాజిక చైతన్యం, ఉద్యమ దిశను సూచిస్తూ ప్రేరణను కలిగించే ఈ పుస్తకం ఆవి ష్కరణ సభలో నేతలు సత్య కుమార్ యాదవ్, ఈటల రాజేం దర్, మహేశ్ కుమార్‌గౌడ్, ఆర్ కృష్ణయ్య, మంద కృష్ణ మా దిగ, అద్దంకి దయాకర్, ఏ అనిల్, ప్రొఫెసర్ గంటా చక్రపాణి, చిరంజీవులు, వి ప్రకాశ్, దాసోజు శ్రావణ్, జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎం, సురేందర్ పాల్గొంటారని వెల్లడించారు.

పొన్నంను కలిసిన బత్తిని సోదరులు

మంత్రి పొన్నం ప్రభాకర్‌తో బత్తిని సోదరులు

చార్మినార్, జూన్ 13 : హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మినిస్ట ర్‌గా పునర్నియమితులైన రాష్ట్ర రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బహ దూర్‌పుర నియోజకవర్గం ఇన్‌చార్జి పులిపాటి రాజేశ్‌కుమార్ ఎక్సిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం వితరణ చేసిన బత్తిని శంకర్ గౌడ్, బత్తిని అనిరుధ్‌గౌడ్ లు శుక్రవారం అయన నివా సంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

చెట్టుకొమ్మల తొలగింపు

చెట్టుకొమ్మల తొలగింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ బి. పద్మారెడ్డి

అంబర్‌పేట, జూన్ 13: గురువారం రాత్రి కురిసిన వర్షా నికి బాగ్‌అంబర్‌పేట డివిజన్లోని సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో చెట్టు కూలి రోడ్డుకు అడ్డంగా పడింది. దీంతో కాలనీవాసుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసు కున్న కార్పొరేటర్ బి. పద్మా వెంకటరెడ్డి శుక్రవారం ఉదయం అక్కడికి వెళ్లి జీహెచ్‌ఎంసీ సిబ్బందిని రప్పించి చెట్టు కొమ్మ లను తొలగింపజేశారు.

గురువులు విజ్ఞాన వ్యాప్తికి వారధులు

చార్మినార్, జూన్13 : విద్యార్థి జ్ఞానవ్యాప్తికి మాధ్యమం లాంటి వాడు గురువు. కేవలం బోధనకే పరిమితం కాకుండా విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వహిస్తూ వారిలోని ప్రతిభను వెలికితీసే వారే ఉత్తమ గురువులని డిప్యూటీ ఐఎఎస్ కే దశరత్ అన్నారు. బడిబాట కార్యక్ర మంలో భాగంగా హైదరాబాద్ పాతబస్తీ చాంద్రాయణగుట్ట సెగ్మంట్ బండ్లగూడ మండల విద్యాశాఖ కార్యలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయ్యయుల సన్మాన కార్యక్రమంలో ఆయన పోలీస్ ఇన్స్పెక్టర్ గోపితో కలిసి ముఖ్యథిగా పాల్గొని ఉపాధ్యాయు లను సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బోధనలో కొత్త దనం, సామాజిక సమస్యల పరిష్కారంలో తమవంతుగా కృషిచేస్తా రని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో విద్యబోధన అంశాలపై స్థానిక ప్రజలకు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి స్కూల్‌లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని ఆయన సూచించారు. అనం తరం ఇన్‌స్పెక్టర్ గోపి మాట్లాడుతూ.. తన మేథస్సును చిన్నారులతో పంచుకుంటు ముందుకు సాగేవారే ఉత్తమ గురువులని అన్నారు టీచర్ యూనియన్ నాయకుడు అబ్దుల్ జబ్బార్ మాట్లాడుతూ... విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ప్రభుత్వ పాఠశా లల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నారని విటిని స్థానిక విద్యార్థులు విని యోగించుకుని చదువుకోవాలని కోరారు. చివరకు అతిథులకు శాలు వా పూలబోకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీచర్ యూ ని యన్ నాయకులు తదితరులు ఇతరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానిస్తున్న ఐఎస్‌ఓ

నాంపల్లికోర్టులో తాగునీటి ప్లాంట్ ప్రారంభం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్సీ రాంచెందర్‌రావు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, జూన్ 13 : నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన త్రాగునీటి ప్లాంట్‌ను శుక్రవారం మాజీ బార్ అసోసియేషన్ అధ్య క్షుడు, ఎమ్మెల్యే కాలేరు వేంకటేశ్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. నాంపల్లి కోర్టులో నీటి వసతికి అధునా తన పరికరాలతో రూపొందించిన ప్లాంట్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నా రు. న్యాయవాదులకు, కక్షీదారులకు తాగు నీటి సమస్యలేకుండా ప్లాంట్ ఏర్పాటు చాలా ఉపయుక్తమని తెలిపారు. నాంపల్లి కోర్టుల మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ రాంచెందర్‌రావుతో కలిసి ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మాజీ అధ్య క్షుడు ప్రభాకర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్లు ఆలుగడ్డల అనిల్, చింతల క్రిష్ణ, డిఫెన్ కౌన్సిల్ డి. అనం తరఘు, సీనియర్లు హాజరయ్యారు. ఈ కార్య క్రమాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కిశోర్, ప్రధాన కార్యదర్శి ఎన్వీ. రమణగౌడ్, ఉపాధ్యక్షుడు రవీందర్, చంద్రమోహన్, సంయుక్త కార్యదర్శి గోపీ, కోశాధికారి రవీం దర్‌నాయక్, మహిళా ప్రతినిధి పద్మావతి, గ్రంథాలయ కార్యదర్శి స్రవంతి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీలత, పవార్, సభ్యుల సమ క్షంలో నిర్వహించారు. అతిథులను శాలవా లతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందిం చారు.

గోల్కొండ బోనాలకు కనిపించని సన్నాహాలు

● ఉన్నది 15రోజులు ● ఏర్పాట్లు మొదలు పెట్టని అధికారులు ●ఆందోళనలో భక్తులు

గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ ఆలయం

మెహిదీపట్నం, జూన్ 13: గోల్కొండ కోటపై ఉన్న జగదాం బిక ఎల్లమ్మ ఆలయంలో ప్రారం భమయ్యే ఆషాఢ బో నాల కోసం ప్రభుత్వం తరపున ఎలాంటి సన్నాహాలు చేపట్టకపోవడంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదే ళ్లుగా గోల్కొండ బోనాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చిందని, బోనాలకు నెలరోజుల ముందుగానే ప్రభుత్వం ప్ర త్యే కంగా సమీక్ష సమావేశం నిర్వ హించి అన్ని శాఖల అధికారులకు ఏర్పాట్ల కోసం సూచనలు చేస్తూ వచ్చిందని తెలిపారు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఈ దిశగా ఎలాంటి చర్యలు చేప ట్టకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. కేవలం 15 రోజులే ఉండటం, ఇప్పటివరకు ఎలాంటి పనులు ప్రారంభం కాకపోవడంతో బోనాల నిర్వహణ ఎలా ఉంటుందోనని అందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోనాల ఉత్సవాలకు కమిటీని మాత్రం తొందరగానే వేసుకున్న అధికారులు ఏర్పాట్ల గురించి పట్టించుకోకపోవడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా ఉన్నతాధికారులు స్పందించి గో ల్కొండ బోనాల కోసం ఏర్పాట్లను ప్రారం భించాలని కోరుతున్నారు.

విమాన ప్రమాద మృతులకు సంతాపం

సుల్తాన్‌బజార్, జూన్ 13 : అహ్మదాబా ద్‌లో ఇటీవల జరిగిన విమాన ప్రమాదం లోచనిపోయిన ప్రయాణికులతో పాటు ఐదు గురు ఎంబీబీఎస్ విద్యార్థులు, ఓ పోస్ట్ గ్రా డ్యుయేట్ వైద్య విద్యారి బలైపోయిన ఘట నపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తె లంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ దువ్వా రు ద్వారకానాథ్‌రెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ డాక్టర్ టి. దయాల్‌సింగ్, రాష్ట్ర శాఖ కార్యదర్శి డా క్టర్ వి. అశోక్‌తో పాటు రాజశేఖర్ కార్యవర్గం శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం ప్రకటించారు. ఈ తీవ్ర విషాద సమయంలో వారి కుటుం బాలకు మనోబలం కలగాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన

కొవ్వొత్తుల ప్రదర్శనలో సిటిజన్ కౌన్సిల్ ప్రతినిధులు

అబిడ్స్, జూన్ 13: అహ్మదాబా ద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘ టన తనను తీవ్రంగా కలిచి వేసిం దని విద్యావేత్త జ్ఞాన భారతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ వి.ప్రభా కర్ రావు అన్నారు. శుక్రవారం పా త బస్తీ గౌలిపుర జ్ఞాన భారతి ఉన్నత పాఠశాలలో తెలంగాణ సిటి జన్స్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వ ర్యంలో ఎయిర్ ఇండియా విమాన దుర్ఘట నలో మృతి చెందిన వారికి ఏర్పాటు చేసిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిం చారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాధా కృష్ణ, పవన్‌రెడ్డి మాట్లాడుతూ దుర్ఘటనలో ప్రయాణికులే కాకుండా యువ వైద్యులను కూడా కోల్పోయామన్నారు. కాంగ్రెస్ నాయ కుడు కాశమోని శ్యాంరావు ముదిరాజ్, అమె రికా దేశ పర్యటనలో ఉన్న తెలంగాణ సిటి జన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ ఈ విమాన దుర్ఘటనలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులను వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్య క్రమంలో ప్రముఖ సంఘ సేవకులు సామ విజయ్‌కుమార్, పోతురాజు, తెలంగాణ విద్యుత్ శాఖ బీసీ విభాగం కార్యదర్శి జి వేణుగోపాల్, పాఠశాల సిబ్బంది రమాదేవి, విజయలక్ష్మి, సీహెచ్ స్నేహలత, నిర్మల, ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొని ప్రసం గించి సంతాపం తెలియజేశారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సమావేశంలో మాట్లాడుతున్న శ్మశాన వాటిక ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్

కాచిగూడ, జూన్ 13: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని శ్మశాన వాటిక ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ అన్నా రు. శ్మశాన వాటిక ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో మహిళల కోసం నూతనంగా బ్యూటిషన్ కో ర్సును శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కొన్ని సంవత్సరా లుగా పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆ ధ్యాత్మిక పుస్తకాలతో రీడింగ్ రూమ్, యో గా క్లాసులు, మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దానికి తోడు మహిళల కోసం ఉచిత బ్యూటిషన్ కోర్సును ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ ఎస్. గోపాల్ రావు జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రాజ్‌కుమార్ విగ్, సాయిగిరిధర్, విజయ్ కుమార్, బి.కృష్ణగౌడ్, నందకిషోర్ యాదవ్, వీరస్వామి, నరోత్తమ రెడ్డి, డాక్టర్ కొండ శ్రీని వాసరావు, జ్ఞానవతి, వేద తదితరులు పాల్గొ న్నారు.

నాణ్యమైన విద్యను అందించే విద్యా సంస్థలు రాణిస్తాయి

జూనియర్ కళాశాలను ప్రారంభిస్తున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

అబిడ్స్, జూన్ 13: విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించే విద్యా సంస్థలు మం చిగా రాణిస్తాయని గోషామహల్ నియోజక వర్గం ఎమ్మెల్యే టి. రాజాసింగ్ అన్నారు. కా ర్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయం వద్ద నూత నంగా ఏర్పాటు చేసిన రిలయన్స్ హైటెక్ జూనియర్ కళాశాలను ఆయన డైరెక్టర్ టి జితేందర్ సింగ్, ప్రిన్సిపాల్ నిషా సింగ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ.. కార్వాన్ ప్రాంత ప్ర జల కోసం జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం పట్ల జితేందర్ సింగ్‌ను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్, గోషా మహల్ కార్పొ రేటర్ లాల్‌సింగ్, లోద్ క్షత్రియ సదర్ పంచా యతీ కమిటీ అధ్యక్షుడు మహేశ్‌సింగ్, గాల య్య, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్, చంద్రశేఖర్, నరేశ్‌సింగ్ పాల్గొన్నారు.

కత్తితో దాడి .. వ్యక్తి అరెస్ట్

కాచిగూడ, జూన్ 13: కత్తితో దాడి చేసిన యువకున్ని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ ఇన్ స్పెక్టర్ తల్లోజు జోత్స్న, అడ్మిన్ ఎస్సై పి.రవికుమార్ వివరాల ప్రకారం.. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన ఆశిష్ సహన్(25) పె యింటర్ గా పనిచేస్తూ కాచిగూడ చెప్పల్ బజార్‌లో ఉంటున్నాడు. గురువారం ఆశి ష్ సహన్ మద్యం సేవించి ఆ మత్తులో చెప్పల్ బజార్‌కు చెందిన సంజయ్ సహని మెడపై కత్తితో దాడి చేశాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. సంజయ్ సహని ఫిర్యాదు మేరకు ఆశిష్‌సహన్‌ను శుక్ర వారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి నట్లు అడ్మిన్ ఎస్‌ఐ తెలిపారు.

విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

అంబర్ పేట, జూన్ 13 : శనివారం అంబర్ పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో కరెంటు సరఫరాలో అంత రాయం ఏర్పడనుందని ఎడీ జి. నాగేశ్వర రావు తెలిపారు.

ఉదయం 10 నుంచి 11 గంటల వరకు

11కేవీ టూరిస్ట్ హోటల్ పాక్షిక ఫీడర్, కేవీ ఫీవర్ హాస్పిటల్ ఎస్ఎస్, టూరిస్ట్ హో టల్, చప్పల్ బజార్, బజాజ్ షో రూ మ్, కాచిగూడ ప్రధాన రహదారి ప్రాంతాలు.

ఉదయం 10: నుంచి 11 గంటల వరకు

11కేవీ ప్రివెంటివ్ మెడిసిన్ పాక్షిక ఫీడర్ (33/11 కేవీ నారాయణగూడ ఎస్ ఎస్) గౌరమ్మగల్లి, రాజీవ్ గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్, సాయి బాబా కమాన్ పరిసర ప్రాంతాలు.

3 నుంచి 3:30 గంటల వరకు

11కేవీ విద్యానగర్ ఫీడర్ (33/11కేవీ ఇండస్ట్రియల్ ఎస్ఎస్) ఆదిక్మెట్, విద్యాన గర్ అండ్ పరిసర ప్రాంతాలు.

11కేవీ బాలాజీనగర్ ఫీడర్ (33/ 11కేవీ జమిస్తాన్‌పూర్ ఎస్ఎస్) బాలాజీ నగర్, లలితానగర్, అడిక్‌మెట్‌లో కొంత భాగం & చుట్టుపక్కల ప్రాంతాలు.

11కేవీ బర్కత్‌పురా ఫీడర్ (33/11 కేవీ పారిశ్రామిక ఎస్ఎస్) బర్కత్‌పురా, పద్మ కాలనీ, శంకర్‌మట్ కూరగాయల మార్కెట్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదు.

నానల్ నగర్ లో జోనల్ కమిషనర్ పర్యటన

అధికారులతో మాట్లాడుతున్న జేసీ అనురాగ్ జయంతి

మెహిదీపట్నం, జూన్ 13 : ప్రజల సమస్య లను పరిష్కరించడానికి అధికారులు నిరంతరం కృషి చేయాలని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం కార్వాన్ నియోజకవర్గంలోని నానల్ నగర్ డివిజన్లో ఖైర తాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, సర్కిల్ 13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, ఈ ఈ లా ల్ సింగ్ , ఏ ఎం ఓ హెచ్ ఇర్షద్ తదితరులతో కలి సి పర్యటించారు. ఈ సందర్భంగా పలు సమస్య లపై అధికారులతో చర్చించారు. ముఖ్యంగా పారి శుధ్య, రోడ్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు.

మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ

వైద్యులతో ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్

అబిడ్స్, జూన్ 13 : మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం తమ దవాఖా నలో వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నట్లు ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్‌ప ర్సన్, ఎండీ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ అన్నారు. సేవలను విస్తరించడంలో భాగంగా, ఫె ర్నాండెజ్ హాస్పిటల్ బోగ్గు లకుంటలో నూతన అవుట్‌పేషెంట్ క్లిని క్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న ఎవిటా ఫెర్నాండెజ్ మాట్లాడుతూ.. కరుణ మా ప్రతి పనికి ఆధారం. గౌరవం, సానుభూతి, క్లిని కల్ ఎక్సలెన్స్‌తో కూడిన ఆరోగ్య సంరక్షణను అందించే మా నిబద్ధతకు ఈ నూతన క్లినిక్ దర్పం పడుతుందన్నారు. ఈ కొత్త క్లినిక్‌లో అన్ని ప్రత్యేక అవుట్‌పేషెంట్ సౌకర్యాలు ఒకే చోట గైనకాలజీ విభాగం పీసీఓడీ, ఫైబ్రాయిడ్స్, వం ధ్యత్వం వంటి సమస్యలకు ప్రత్యేక సంప్రదింపులు, అత్యా ధునిక అల్ట్రాసోనోగ్రఫీ-గైడెడ్ చికిత్సలను అందించడం జరుగుతుందన్నారు. ఈ క్లినిక్‌లో నియోనాటాలజీ, పీడి యాట్రిక్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ఇందులో నవజాత శిశువులు, పిల్లల ఆరోగ్యాన్ని పరిశీలిం చడం, వారి ఎదుగుదల పర్యవేక్షణ, నిపుణుల మార్గదర్శక త్వంలో టీకాలు వేయడంతోపాటు తదితర సేవలు అందు బాటులో ఉన్నాయని తెలిపారు.

చిత్ర శిల్ప కళాకారుడు జయన్నను యువత ఆదర్శంగా తీసుకోవాలి

రవీంద్రభారతి , జూన్ 12: ప్రముఖ చిత్ర శిల్ప కళా కారుడు జయన్నను యువత ఆదర్శంగా తీసుకోవాలని హైదరాబాద్ ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షుడు జివై గిరి అన్నారు. జయన్నకు అభినందన సభ చిత్రకళాఆర్ట్స్ అకాడమీ ఆధ్వ ర్యంలో రవీంద్ర భారతి లోని సమావేశం మందిరంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవై గిరి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జయన్న నిరుపేద కుటుంబంలో జన్మించి చిత్రకళలపై ఆసక్తి పెంచుకుని సుదీర్ఘ సాధన చేసి పేరు ప్రఖ్యాతలను సంపా దించుకున్నారని తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకత ను వెలికి తీసి చిత్ర, శిల్పకళా రంగాలలో ఉన్నత స్థాయిలో నిలబెట్టిన గొప్ప వ్యక్తి జయన్న అని కొనియాడారు. అనం తరం జయన్నకు కళా రంగానికి చేసిన సేవలకు గుర్తించి చి త్ర, శిల్ప మహ కళాతపస్వి అవార్డును అందజేశారు. కార్య క్రమంలో సంస్థ అధ్యక్షుడు స్టార్ కే రాజు, తెలంగాణ పో లీస్ అకాడమీ విజ్వలైజర్ సి. కృష్ణ , రాయుడు, కరుణాకర్, నాగరాజు, మంజుల రాణి, శివాని పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

బస్తీలో చెత్తను తొలగింపచేస్తున్న కార్పొరేటర్, అధికారులు

కాచిగూడ, జూన్ 13: వర్షాకాలంలో వచ్చే వ్యాధులను అరి కట్టడానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచిగూడ డివి జన్ లోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్, డీఎంసీ మారుతి దివాకర్, ఏఎంవోహెచ్ హేమలత పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలంలో ప్రజలు శుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని ఆమె సూచిం చారు. ఈ కార్యక్రమంలో రాందాస్, సుభాష్ పటేల్, అర వింద్, భీమ్రాజ్, లావణ్య, సంతోష్, రవి యాదవ్, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం నియామకం

తెలంగాణ ఎలక్షన్ మెటీరియల్ మ్యానుఫ్యాక్చర్స్, ట్రేడర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

కాచిగూడ, జూన్ 13: తెలంగాణ ఎలక్షన్ మెటీరియల్ మ్యాను ఫ్యాక్చర్స్, ట్రేడర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్ర వారం ఎస్.వి.ఎం. హోటల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎక్కాల నందు, అధ్యక్షుడిగా నాగుల జగ న్, ప్రధాన కార్యదర్శిగా ద్యావనపల్లి మురళి, ఉపాధ్యక్షులుగా ఉస్మాన్ షేక్, జి. వేణు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏ కృష్ణారెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎక్కాల భిక్షపతి, కోశాధికారిగా కటకం వాసు, అడ్వైజర్ గా జి.కిశోర్ ను ఎన్నుకున్నారు. అసోసియే షన్ అభివృద్ధి కోసం రెండేళ్లపాటు బాధ్యతగా కృషి చేస్తామని నూతన కార్యవర్గం ప్రతిజ్ఞ చేసింది.

మంచినీటి సమస్యలు లేకుండా చూడండి

ప్రజలకు మంచినీటి సమస్యలు లేకుండా జలమండలి అధి కారులు పనిచేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయిను ద్దీన్ అన్నారు. శుక్రవారం టోలిచౌకి నానాల్ నగర్ డివిజన్లలో జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే, కార్పొరేటర్ నసీరు ద్దీన్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నీటి సరఫరా సక్ర మంగా జరిగేలా చూడాలని ఆదేశించారు.

– మెహిదీపట్నం, జూన్ 13

యోగా, పర్యావరణంపై అవగాహన

మానవాళికి పర్యావరణం, యోగా ప్రాముఖ్యత అవసరాన్ని వివ రిస్తూ కార్వాన్‌లో తమ విద్యార్థులతో కలిసి అవగాహన కల్పించిన సరస్వతి శిశు మందిర్ పాఠశాల యాజమాన్యం.

– కార్వాన్, జూన్ 13

లా కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ లా కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్బీ, ఎల్ఎల్బీ ఆనర్స్ కోర్సుల రెండు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్, మొదటి, ఐదో సెమిస్టర్ ఇంప్రూవ్మెంట్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్బీ, బీబీఏ ఎల్ఎల్బీ, బీకాం ఎల్ఎల్బీ కో ర్సుల రెండు, ఆరు, ఎనిమిది, పదో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్, ఇంప్రూవ్మెంట్ పరీక్షా ఫీజును ఈ నెల 30వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 200 అపరాధ రుసుముతో వ చ్చే నెల 5వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. వివరాలకు ఓయూ వెబ్సైట్ www.osmania.ac.in లో చూసుకోవాలి.

డీడీఎంఎస్ కోఫేమ్ లో వివిధ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ : క్యాంపస్ లోని దుర్గా బాయ్ దేశ్ ముఖ్ మహిళా సభ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ మీడియా ఎడ్యుకేషన్ లో వివిధ కోర్సులకు దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల చైర్పర్సన్ డాక్టర్ వై. రమాప్రభ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ కర్ణాటక సంగీతం (ఫుల్ టైం), ఎంఏ కర్ణాటక సంగీతం (పార్ట్ టైం ఇన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్) కోర్సు లలో చేరేందుకు మహిళలే అర్హులని పేర్కొన్నారు. కర్ణా టక వోకల్ లో ఒక సంవత్సరం బ్రిడ్జి కోర్సు, డెవోష నల్ మ్యూజిక్ (సంకీర్తన)లో ఆరు వారాల సర్టిఫికెట్ కోర్సు, వీణ, వయొలిన్, కీబోర్డ్, ఫ్లూట్లలో ఒక సంవ త్సరం సర్టిఫికెట్ కోర్సు, సౌందర్య లహరి, క్లాసికల్, వెస్టన్, ఫోక్ డ్యాన్స్, ఆర్‌జే, వాయిస్ ఓవర్, యాక్టిం గ్, యాంకరింగ్, న్యూస్ రీడింగ్, రిపోర్టింగ్, ఎడి టింగ్, డబ్బింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో సర్టిఫికెట్ కోర్సు, టెక్చర్ ఆర్ట్, రెసిన్ ఆర్ట్, లిప్పన్ ఆర్ట్, క్యాండిల్ మేకింగ్, తంజావూర్ పెయింటింగ్, కార్టూనింగ్, డాల్స్ మేకింగ్, స్టోరీ టెల్లింగ్ విత్ ఫ్లాష్ కార్డ్స్, బ్యూటీ షియన్ తదితర అంశాల్లో సర్టిఫికెట్ కోర్సులను అంది స్తున్నట్లు చెప్పారు. ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు 9441768811, 9393949415 నంబర్లలో సంప్రదించాలి.